

ఉషశ్రీ ప్రొడక్షన్స్
విచిత్ర దాంపత్యం
నిర్మాత: పి. చిన్నపరెడ్డి M.Sc.,
దర్శకత్వం: పి. చంద్రశేఖరరెడ్డి B.A.,

నటీనటులు

శోభన్‌బాబు	శ్రీమతి సావిత్రి
గుమ్మడి	విజయనిర్మల
రాజబాబు	విజయలలిత
ప్రభాకరరెడ్డి	మీనాకుమారి
కె. వి. చలం	కుమారి పద్మిని
సాక్షి రంగారావు	బేబీ రోజారమణి
మాష్టర్ సతీష్	ఝాన్సీ
	మంజుల
	జానకి
	రాజేశ్వరి

వెల : 10 పైసలు

స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ-4.

అతిథి నటులు

నాగయ్య, రమణారెడ్డి, చంద్రమోహన్,

రామ్మోహన్, ఏడిద నాగేశ్వరరావు,

రమాప్రభ, ఛాయాదేవి,

మాలతి.

సోల్ డిస్ట్రిబ్యూటర్స్ :
అనీల్ ప్రకాష్ ఎంటర్‌ప్రైజెస్

విడుదల : నవయుగ

కథా సంగ్రహము

మధ్యతరగతి కుటుంబీకుడు ముకుందరావు. చెల్లెలు సుమతికి సంగీతం మీదున్న ఆసక్తిని గమనించి వీణను బహూకరించిన ముకుందరావు, భార్య దుర్గ ఆగ్రహానికి గురవుతాడు.

దుర్గ పట్టుదలమీద అవధాని సహాయంతో చెల్లెలు పెళ్ళి మోహన్‌తో జరిపిస్తాడు.

కాపురానికి వెళ్ళిన సుమతి, భర్త ప్రవర్తనతో హడలిపోతుంది. విపరీత ప్రవర్తనతో మోహన్ కారణం లేకుండానే సుమతిని అవమానిస్తాడు. దీనిని కళ్ళారా గమనించినదుర్గ, సుమతిని పుట్టింటికి తీసుకుని వస్తుంది. భార్యను గద్దించి సుమతిని తిరిగి మోహన్ దగ్గరికి తీసుకువస్తాడు ముకుందరావు.

సుమతిని స్వీకరించటానికి మోహన్ నిరాకరిస్తాడు. నచ్చజెప్పబోయిన ముకుందరావు మోహన్ చేత అవమానించబడతాడు. సుమతి భర్తతో తన యింట్లో తన స్థానం కోసం వాదిస్తుంది.

బలవంతంగా మోహన్ సుమతిని యింట్లో నుండి గెంటివేస్తాడు. దుర్గ తమ్ముడు రాజు, అతని భార్య రమ వీధుల పాలైన సుమతికి ఆశ్రయం యిస్తారు. రాజు ఆసరాతో సుమతి మంచి వీణా విద్వాంసురాలిగా పేరు తెచ్చుకుంటుంది. లోకం అనే మాటలకు రెచ్చిపోయినమోహన్ విజయను పెండ్లాడుతాడు. విజయ, ఆమె సోదరుడు శంకరం అవధాని సహాయంతో మోహన్ యింట్లో మకాం పెడతారు. ఎత్తుకు పైఎత్తు వేసి విజయ మోహన్ ఆస్తిని కాజేసి అతనిని వీధుల పాలు చేస్తుంది.

విజయకు బుద్ధి జెప్పటానికి రాజు మారువేషంలో ప్రయత్నిస్తాడు.

సుమతి కాపురం తన వలనే చెడిపోయిందని దుర్గ కుమిలిపోతూ ఉంటుంది___

భర్తకోసం ఎదురుతెన్నులు చూస్తూంటుంది సుమతి —

సుమతి, మోహన్‌లు ఏకమౌతారా ?

విజయ, శంకర్‌లకు బుద్ధి వస్తుందా ?

విజయ, మోహన్‌ల పెళ్ళి ఏ పరిస్థితులకు దారి తీస్తుంది?

వీధుల పాలైన మోహన్ సుమతిని కలుసుకుంటాడా ?

యీ విచిత్ర దాంపత్యాలు దేనికి దారి తీస్తాయి —?

వంటరిగా స్త్రీ సమాజంలో నిలువగలదా ?

ఒక స్త్రీ నిస్సహాయతను తోటి స్త్రీ సహిస్తుందా ?

యీ సమస్యలకు పరిష్కారం మా వెండి తెరపై చూడండి !

రచన : పద్యం పాడినవారు :
ఆరుద్ర పి. సుశీల

రూప సుందరుడేని కురూపియేని
భోగియైన కడు దీర్ఘ రోగియేని
దురితుడైనను పావన చరితుడైన
భర్తృ సంసేవ పడతికి పరమ పదము

పాట నెం. 1

రచన : పాడినవారు :
సి. నారాయణరెడ్డి సుశీల - బృందం

పండితనెహ్రూ పుట్టినరోజు
పాపలందరికి పుట్టినరోజు
మమత సమత పుట్టినరోజు
మంచికి కోవెల కట్టినరోజు
ముత్యంలాంటి మోతీలాలుకు
రత్నంలా జన్మించాడు
జాతిరత్నమై వెలిగి యింకొక
జాతిరత్నమును కన్నాడు।
అతడే జవహర్‌లాలు
అతనికి మన జే జే లు ॥
తలపై తెల్లని టోపీ
ఎదపై ఎఱ్రగులాబీ।
పెదవులపై చిరునవ్వు
మదిలో పున్నమి పువ్వు
చేతిలో పావురం। మన జాతికి
అతడే గోపురం
మహాత్మగాంధీ అడుగుజాడలో
స్వరాజ్య సమరం నడిపాడు।
రణదాహంతో రగిలే జగతిని
శాంతిసుధలు కురిపించాడు।
కన్నుమూసినా జవహర్‌లాల్
కంటిపాపగా ఉన్నాడు
ఇంటింట జ్యోతిగా వున్నాడు।
ఛా ఛా నెహ్రూ అమరరహే॥

పాట నెం. 2

రచన : పాడినవారు :

సి. నారాయణరెడ్డి సుశీల

పల్లవి : నా మనసే వీణియగా పాడనీ
నీ వలపే వేణువుగా మ్రోగనీ

చరణం 1 : కాదని ఎంతగ కసిరినా। కడ
కన్నుల కెంపులు కురిసినా। ఏ
నాటికైన నీ రాధనురా। ఒక
నాటికీ తీరని గాథనురా। నీ
రాధనురా॥ ॥పల్లవి॥

చరణం 2 : వెదురు పొదలలో దాగినా। నీ
వేవనిలో తిరుగాడినా। నీ
పదములు నాలో మెదలునురా। నా
హృదయము నిన్నే వెదకునురా॥ ॥పల్లవి॥

చరణం 3 : సిరులు కోరి నిను కొలిచితినా ?
మరులు పొంగి నిను వలచితినా ?
ఎన్నో జన్మల అనుబంధం।
యిరివురినీ కలిపిన బంధం॥ ॥పల్లవి॥

పాట నెం. 3

రచన : పాడినవారు :

ఆత్రేయ పి. సుశీల

ఎవరికోసం ?
ఎవరికోసం ?
ఎంతకాలం ?
ఈ జాజితీగ రోజు రోజూ
పూలుపూచే దెవరికోసం
ఎంతకాలం ?

వాడిపోయిన నిన్నలన్నీ మరిచిపోయి
చిగురులేసే ఒక్క రేపును తలచి మురిసి
ఆ రేపు నేడె నేడు నిన్నై
రూపుమాసి పోవువరకూ

ఎదురుతెన్నులు చూచుకొంటూ
ఎరుపుకన్నులు సోలిపోతూ
ఎవరికోసం ?

కట్టుకున్న పందిరేమో కాలదన్నె
పుట్టిపెరిగిన పాదులో మమతెండిపోయె
ఇవ్వగలిగిన దివ్వెలేక
పొందవలసిన దేది పొందక
పొద్దు పొద్దూ మొగ్గలేస్తూ
తెల్లవారే రాలిపోతూ....
ఎవరికోసం ?

ముళ్ళకంచెలు రాయిరప్పలు దాటినాను
మొండిబ్రతుకును ఒంటరిగనే మోసినాను
రాగమన్నది గుండెలో
రాజుతున్నది ఎందుకో
రగిలి రగిలి నేను నేనుగ మిగిలిపోవుటకా ?
మిగిలియున్న రోజులైనా వెలుగుచూచుటకా
॥ఎవరికోసం॥

పాట నెం. 4

రచన : ఉషశ్రీ

పాడినవారు : ఎల్. ఆర్. ఈశ్వరి

నీలాల నింగిపై చందమామా నువ్వు
రేయంతా తిరిగావు చందమామా
మబ్బులో మాయమై మనసులో లీనమై
చీకట్లు చీల్చుతూ చిరుకాంతి చల్లుతూ
చెంగలువ చెలియతో చెలియపై కూర్మితో
వనమంతా తిరిగావు వన్నెలే కూర్చావు ॥నీలాల॥
నింగిలోంచి నిలిచి చూస్తూ చల్లనీ వెన్నెలను
ఇంపుగా చిలుకుతూ వింతకాంతులొలుకుతూ
ఒళ్ళంతా పులిమావు వలపువేడి రేపావు
వంటరైన నన్నుజూచి వంకరగా నవ్వావు
॥నీలాల॥
మనసులో మమతనింపి వయసులో వలపుజల్లి
చుక్కల్లో చిక్కావు పక్కకైన రాలేవు

చెలియపై చెలిమితో చెలిమిలోని చనువుతో
చల్లనైన వెన్నెలను మెల్లగా కురిశావు ॥నీలాల॥

పాట నెం. 5

రచన : పాడినవారు :

సి. నారాయణరెడ్డి సుశీల

శ్రీ గౌరి శ్రీగౌరియే । శివుని శిరమందు
ఏ గంగ చిందులు వేసినా ॥శ్రీ గౌరి॥
సతిగా తనమేను చాలించి
పార్వతిగా మరుజన్మ ధరియించి
పరమేశునికై తపియించి
ఆ హరుమేన సగమై పరవశించిన ॥శ్రీ గౌరి॥
నగకన్యగా తాను జనియించినా
జగదంబయైనది హైమవతి
సురలోకమున తాను ప్రభవించినా
తరళాత్మయైనది మందాకిని
ఒదిగిఒదిగి పతిపదములందు నివసించియుండుగౌరి
ఎగిరి ఎగిరిపతిసిగను దూకి నటియించుచుండు గంగ
లలితరాగ కలితాంతరంగ గౌరి
చలితజీవన తరంగ రంగ గంగ
ధవళాంశు కీర్తిగౌరి
నవఫేనమూర్తి గంగ
కల్పాంతమైన
భువనాంతమైన
క్షితియెరుగని మృతియెరుగని నిజమిది
శ్రీ గౌరి శ్రీ గౌరియే

పాట నెం. 6

రచన : పాడినవారు :

సి. నారాయణరెడ్డి బాలసుబ్రమణ్యం, రమణ.

బ్రహ్మపట్నం పోదమంటే దారితెలియదు అన్నయ్యా
సూటిగా చుక్కానిపట్టి నావనడపవే చెల్లెలా

దిక్కు తెలియకవుందిరా । దిగులు దిగులుగా వుందిరా
హోరుగాలి విసురుతుంది । తీరమెక్కడ వుందిరా
చెప్పవేరా అన్నయ్యా ।
పసిడివెలుగులు కుమ్మరించే ప్రమిదనే కాలదన్నితి
పట్టిమిణుగురు వెంటపడి ఏగట్టుదొరకక కుమిలిపోతి
ఏమిచెప్పను చెల్లెలా ॥పల్లవి॥

గూడువీడిన గువ్వలు నీడచేరే దెన్నడో
కానరాని దైవమే కరుణచూపే దెన్నడో
చెప్పవేరా అన్నయ్యా ।
తెలిసిచేసిన పాపమును ఏదేవుడూ మన్నించడమ్మా
కర్మఫలమును అనుభవించక కాలమే సహించదమ్మా
ఏమిచెప్పను చెల్లెలా ॥పల్లవి॥

టెక్నీషియన్స్

కథ, స్క్రీన్‌ప్లే: పి. చిన్నపరెడ్డి M.sc.
మాటలు : మద్దిపట్ల సూరి, మోదుకూరి జాన్సన్, & ఉషశ్రీ
పాటలు : డా॥ సి. నారాయణరెడ్డి, ఆత్రేయ, ఆరుద్ర & ఉషశ్రీ
ప్రొడక్షన్ : జి. గన్నయ్య & కె. నరసింహారావు, సారథి.
కాస్ట్యూమ్స్ : బాలకృష్ణ
మేకప్ : నారాయణ
స్టిల్స్ : శ్యాంకుమార్
కళ : సూరన్న
ఎడిటింగ్ : అంకిరెడ్డి
మ్యూజిక్ : అశ్వత్థామ
కెమెరా : సుఖదేవ్
దర్శకత్వం : పి. చంద్రశేఖర్ రెడ్డి B.A.
నిర్మాత : పి. చిన్నపరెడ్డి M.sc.

సహాయకులు

దర్శకత్వం : ఎం. రాధాకృష్ణ
A. మోహన్‌గాంధి, B.Sc. రాజానందరెడ్డి.
మ్యూజిక్ : బ్రహ్మానందం.
కెమెరా : ప్రసాద్ ఎం. ఏ.
ఆర్ట్ : కళాకార్
ఎడిటింగ్ : సీను, రాజానందరెడ్డి
మేకప్ : రాజు
కాస్ట్యూమ్స్ : మోహన్, సెల్వరాజ్
ప్రొడక్షన్ : లక్ష్మణ్
ఆర్కెస్ట్రా : రామసుబ్బు
స్టూడియోస్ : వీనస్, ఏ. వి. యం.
లాబ్ : విజయ
రికార్డింగ్ : మోహన్, కోటేశ్వరరావు, మోహన్ సుందరం.
సెట్స్ : గోవింద్, ధర్మన్
సెట్ ప్రోపర్టీ : నియోఫిల్మ్ క్రాఫ్ట్స్